షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 324 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 15 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 323 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 14 October 2024 PAGES : 8 PRICE : 5/-

మన్నె గూడెం లో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు

షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు 14

జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని మన్నె గూడెం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. మహిళలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో గునుగు తంగేడు బంతి చామంతి తీరొక్క పూలు సేకరించి అందంగా బతుకమ్మను తయారు చేసుకుని పసుపుతో తయారు చేసిన గౌరమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయ బద్దమైన దుస్తులతో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో షణ్ముఖ వెలుగు తెలుగు దినపత్రిక తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి అల్లాడి రాము కుటుంబ సభ్యులు దివ్య హాసిని ప్రమీల కొత్త పల్లి పద్మ నాగమల్ల వసంత తదితరులు పాల్గొన్నారు

కేంద్ర మంత్రికి 'జడ్' కేటగిరి భద్రత

- కేంద్ర ఫుడ్ ప్రోసెసింగ్, పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు భద్రతను పెంచిన కేంద్రం
- సీఆర్‌పీఎఫ్ బలగాలతో 'జడ్' కేటగిరి భద్రత
- సెంట్రల్ పారామిలటరీ బలగాలకు చెందిన చిన్న టీమ్ ఆయన భద్రతను చూసుకునేది

గ్రామీణ రోడ్లకు మహర్దశ

- కొత్త రోడ్ల నిర్మాణానికి రూ.1,377 కోట్లు మంజూరు
- తొలి దశలో రూ.400 కోట్లు విడుదల
- 92 నియోజకవర్గాల్లో 1,323 కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు నిర్మించనున్న సర్కార్
- అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని వెల్లడి

హైదరాబాద్

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణానికి రూ. 1,377 కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో 92 నియోజకవర్గాల్లో 1,323 కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు నిర్మించనున్నారు. తొలి దశలో రూ.400 కోట్లు విడుదల చేయనున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన రూ.1,300 కోట్ల నిధులు విడుదల - మిగతా3లో

కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం

- అలయ్ బలయ్ పండుగ మన తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిని నింపింది
- పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి, ప్రకృతిని పూజించే పండుగలు మన ఆత్మగౌరవానికి ప్రతీక
- కేసీఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావు
- మిషన్ భగీరథ ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం సురక్షిత నీళ్లు అందించింది
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి

- డారన్ ఏస్‌మొగ్లు, సైమన్ జాన్సన్, జేమ్స్ ఏ రాబిన్‌సన్‌ను వరించిన నోబెల్
- సంస్థల ఏర్పాటు, దేశాల మధ్య సంపదలో అసమానతలపై అధ్యయనం
- ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం నోబెల్ బహుమతి అందజేత

డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి

- క్యాట్‌ను ఆశ్రయించిన నలుగురు అధికారులు
- ఇప్పుడు పనిచేస్తున్న చోటే పనిచేస్తామంటున్న నలుగురు అధికారులు
- తెలంగాణ నుంచి ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్
- ఏపీలోనే కొనసాగేలా చూడాలని క్యాట్‌ను ఆశ్రయించిన సృజన
- తెలంగాణలోనే కొనసాగించాలని రిక్వెస్ట్..

హైదరాబాద్

తనను తెలంగాణలోనే కొనసాగించాలని, డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ ఆమ్రపాలితో పాటు మరో ముగ్గురు అధికారులు కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న ముగ్గురు ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, ఏపీలో పనిచేస్తున్న సృజన క్యాట్‌ను ఆశ్రయించారు. తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు - మిగతా3లో

సాయిబాబా మృతి మానవహక్కుల ఉద్యమానికి తీరనిలోటు

షణ్ముఖ వెలుగు మాన కొండూరు ప్రతినిధి అక్టోబరు 14: అణగారిన వర్గాలను పోరాటం వైపు నడిపించిన సేనాధిపతి ప్రొఫెసర్ సాయిబాబా అని ఆయన మృతి పౌరహక్కుల ఉద్యమానికి తీరని లోటని సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి అన్నారు పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ సాయి బాబా మృతిపై ఆయన స్పందిస్తూ సాయిబాబా ది సాధారణ మరణం కాదని కేంద్రం చేసిన హత్య అని ఆరోపించారు. తొంభై శాతం అంగవైకల్యంతో ఉన్న ఆయనపై నక్సలైటు గా ముద్రవేసి ఉపా చట్టం క్రింద ఏండ్ల తరబడి జైల్లో పెట్టి దుర్మార్గంగా వ్యవహరించిందని అందువల్లే ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మరణించారు అని అన్నారు జైల్లో ఉన్న సమయంలో వారి మాతృమూర్తి మరణించినా అంత్యక్రియలకు కూడా హాజరు కావడానికి బెయిలు ఇవ్వకుండా ఎన్డీఏ ప్రభుత్వం నిరాకరించిందని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన సాయిబాబా తొంభై శాతం అంగవైకల్యం కలిగిన వికలాంగత శరీరానికి

కాదని మనసుకు కాదని భావించి ఉన్నత చదువులు చదివి ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా ఇంగ్లీషు చాలా సంవత్సరాల పాటు బోధించారని ఒక మేధావిగా రచయితగా మానవహక్కుల కార్యకర్తగా ఉద్యమకారుడిగా అంకిత భావంతో పని చేశారని కొని యాడారు.

పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సాయిబాబా పోరాడాడని వికలాంగులకు దళితులకు గిరిజనులకు వెనుకబడిన వర్గాలకు అండగా వారి హక్కులకోసం పోరాడిన సాయిబాబా మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటని ఆయన మృతిపట్ల సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడేందుకు కృషి చేయాలని అదే ఆయనకు నిజమైన నివాళి కాగలదన్నారు. సాయిబాబా పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల కోసం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడం అభినందనీయం అన్నారు.

సన్న రకం వరి సాగుపై మక్కువ చూపాలి

రైతులకు మాన కొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు

షణ్ముఖ వెలుగు మాన కొండూరు తిమ్మాపూర్ ప్రతినిధి అక్టోబర్ 14: సన్న రకం వరి సాగుపై రైతులు మక్కువ చూపాలని మాన కొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సత్యనారాయణ మాట్లాడుతూ సన్న రకం వరి ధాన్యానికి మార్కెట్లో డిమాండ్ ఉందని సన్న రకం బియ్యాన్ని వాడేందుకు ప్రజలు ఇష్టపడుతున్నందున రైతులు కూడా సన్న రకం వరి సాగుపై దృష్టి సారించాలని కోరారు. సన్న రకం వరి సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అందులో భాగంగానే సాగు చేసే రైతులకు 500 బోనస్ ఇస్తోందని గుర్తు చేశారు. రైతులు పండించిన వరి ధాన్యం అమ్మకాల కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. రైతుల డిమాండ్ మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ధాన్యం తూకాల్లో మోసాలకు తావు లేదని స్పష్టం చేశారు. తాలు తరుగు పేరిట ఎలాంటి కటింగులు ఉండవని ఒకవేళ ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలకపల్లి రాజు కృష్ణబాబు నాయకులు బి. రాజు జ్యోతి శ్రీధర్ కొండలరావు తిరుపతి రెడ్డి కే సంపత్ శ్రీకాంత్ సుధాకర్ రెడ్డి బి. సుధాకర్ మామిడి అనిల్ డీ.లింగారెడ్డి పి చిరంజీవి అంకూస్ తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మెట్ పల్లి నుండి శబరి మలై వరకు మహా పాదయాత్ర

15 మంది స్వాములు 16 వందల కిలో మీటర్ల నడక

మెట్ పల్లి ఆలయం లో ఇరుముడి కట్టుకున్న అయ్యప్ప లు

నియమాలతో యాభై రోజుల కఠినమైన దిక్ష

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 14: జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం నుండి పదిహేను మంది స్వాములు శబరిమల మహా పాదయాత్రకు బయలు దేరారు.గురు స్వామి పోతుగంటి రాజేందర్ గత తోమి సార్లు మహా పాదయాత్రకు వెళ్ళగా ఇబ్రహింపట్నం మెట్ పల్లి మండలం లోని పట్టణం లోని మరో పద్నాలుగు మంది స్వాములను సిద్ధం చేసుకుని సోమవారం మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకోని మహా పాదయాత్రను ప్రారంభించారు. అయ్యప్ప స్వామి మాలధారణ అంటే ఎంతో కఠోరంగా ఉండటమే కాక ఇలా మహా పాదయాత్రకు వెళ్ళటం పూర్వ జన్మ సుక్రుతం అని అందులో యాభై రోజులు పాటు స్వామి వారి దర్శనం కోసం దాదాపు పదహారు వందల కిలో మీటర్లు నడిచి వెళ్ళి అయ్యప్ప స్వామి వారిని దర్శించుకోవడం మహాభాగ్యం అని మహా పాదయాత్ర కు వెలుతున్న దీక్షా స్వాములు అభిప్రాయం వ్యక్తం చేశారు. మహా పాదయాత్రకు బయలు దేరిన వారిని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాతృమూర్తి కల్వకుంట్ల సరోజమ్మ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేశాపూర్ రమేష్ గంగుల దేవరాజం నర్సాగౌడ్ అనంతుల రమేష్ పసునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గాజుల నందన్ (చోటు) క్రికెట్ స్మారక టోర్నమెంట్

విజేతగా కేశవపట్నం చోటు 11 జట్టు

షణ్ముఖ వెలుగు ప్రతినిధి శంకరపట్నం అక్టోబరు 14: శంకరపట్నం మండలం కేశవపట్నం జడ్పీహెచ్ఎస్ లో ఈనెల రెండవ తేదీన గాజుల నందన్ జిల్లా స్థాయి స్మారక టోర్నమెంట్ పోటీలను తల్లిదండ్రులు గాజుల రమాదేవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైనవి.క్రికెట్ టోర్నమెంటు లో స్థానిక వ్యాపారవేత్తలు,స్థానిక ప్రజా ప్రతినిధులు క్రీడాకారులకు స్పాన్సర్ గా దుస్తులను పంపిణీ చేశారు.స్మారక టోర్నమెంట్ మంగళవారం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గెలుపొందిన కేశవపట్నం చోటు 11 జట్టు కు రూ.20016 ద్వితీయ బహుమతి నుస్తాలపూర్ జట్టుకు రూ.10016 తృతీయ బహుమతి అన్నారం జట్టుకు రూ.5016 ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రీడాకారులకు అందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గెలుపొందిన జట్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని యువకులు అన్ని రంగాలలో ఉత్సాహంగా పాల్గొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని యువకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక వ్యాపారవేత్తలు సీనియర్ క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం కు కృతజ్ఞతలు తెలిపిన టీ పీసీసీ ఎన్నారై సెల్ ఖతార్ కన్వీనర్

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 14: గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి జీవో విడుదల చేసినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ను టీ పీసీసీ ఎన్నారై సెల్ ఖతార్ కన్వీనర్ ఖాజా నిజాముద్దీన్ సోమవారం సచివాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఏడి ఎన్నారై సెల్ అధికారి ఇ. చిట్టి బాబు తదితరులు ఉన్నారు. గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ప్రతి మంగళవారం శుక్రవారం 'ప్రవాసి ప్రజావాణి' నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి కృషిచేసిన ప్రజా ప్రతినిధులు అందరికీ నిజాముద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కలు నాటిన జనని సంస్థ

షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 14: జనని స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండర్ చైర్మన్ మైదం భాస్కర్ ఆధ్వర్యంలో కానుగు మొక్కలను సోమవారం నాటారు. ఈ సందర్భంగా మైదం భాస్కర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ ఇంట్లో పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటేందుకు కృషి చేయాలన్నారు. చిన్నపిల్లలకు ప్రకృతి పర్యావరణ పరిరక్షణ గురించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవ్వడమే కాక ఎండల తాకిడికి ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రతి ఒక్కరు మేల్కొని ఒక మొక్కను నాటాలని కోరారు. జనని స్వచ్ఛంద సేవ సంస్థ కూడా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే మహా యజ్ఞంలో తమ పాత్ర ఎల్లవేళలా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కో-ఆర్డినేటర్ మైదం భాను సంస్థ అధ్యక్షుడు పేరపు ఆనంద్ జూకంటి సంపత్ పడకండి చంద్రశేఖర్ పెంచికల వేదాంశిక మైదం స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పుండరీకం కుటుంబానికి పద్మశాలి చేయూత బియ్యం అందజేత

షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 14: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం భరత్ నగర్ కాలనీకి చెందిన మండల పుండరీకం ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న పద్మశాలి చేయూత సభ్యులు ఆ కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి యాభై కిలోల బియ్యాన్ని అందజేశారు. పద్మశాలి చేయూత సభ్యులు చిక్క శ్రావణ్ డాక్టర్ చింతకింది మురహరి డాక్టర్ సి హెచ్ వెంకటయ్య వంగరి శివకుమార్ డాక్టర్ చింతకింది వెంకటేష్ గజ్జెల రమేష్ బేతి బాలరాజు ఎన్నం సోమరాజు ఎలగందుల దయాకర్ చింతకింది బాలరాజు భోగ సంతోష్ సందే ఉప్పలయ్య తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ప్రవీణ్ విక్రమార్క లకు ఘన సన్మానం

షణ్ముఖ వెలుగు ప్రతినిధి శంకరపట్నం అక్టోబరు 14: శంకరపట్నం మండలం గద్దపాకలో యమునూరి ప్రవీణ్ గురుకుల పాఠశాలలో లో హిందీ టీచర్ గా పులికోట విక్రమార్క కేంద్ర ప్రభుత్వ పోస్టల్ శాఖలో పోస్ట్ మ్యాన్ గా ఉద్యోగం సాధించారు. గ్రామంలో ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో యూత్ సభ్యులు గ్రామ ప్రజలు మాజీ వైస్ ఎంపీపీ పులికోట రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో శనిగరపు యువరాజ్ శనిగరపు నవీన్ సోమిడి శివశంకర్ కనుకుంట్ల అశోక్ సోముడి రాజు యమునూరు సాయి పులికోట విద్యానందం రాచర్ల నరేష్ దేవునురి నరేష్ శనిగరపు అంజి తదితరులు పాల్గొన్నారు

ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ గా మోతే ఎల్లారెడ్డి

షణ్ముఖ వెలుగు శంకరపట్నం ప్రతినిధి అక్టోబరు 14: శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు మాజీ వైస్ ఎంపీపీ మోతే ఎల్లారెడ్డి ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ గా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నియమించడం జరిగినది ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో తాను చేసిన సేవలను గుర్తించి తమ పై నమ్మకంతో తమను కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ గా నియమించిన ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కి అదే విదంగా తమ నియామకానికి సహకరించిన ఫోరం రాష్ట్ర ముఖ్య సలహాదారుడు ఓరుగంటి ఆనంద్ కు రాష్ట్ర నాయకులకు కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి తో పాటు జిల్లా బాధ్యులకు వివిధ మండలాల అధ్యక్షులకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులకు నాతోటి ఉద్యమకారులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్యమకారుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ ఫోరం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపినారు.

మూసీ పోరాటంపై డైలమాలో బీఆర్ఎస్?

-మొదటిపేజీ తరువాయి

మాజీమంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. ఇప్పటికిప్పుడు లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తెచ్చి మూసీ ప్రక్షాళన చేస్తారని..ప్రభుత్వాన్ని కార్నర్ చేస్తున్నారు. అంతేకాదు మూసీ నిర్వాసితులను ఉన్నఫలంగా పంపిచేస్తే వాళ్లు ఎక్కడికి వెళ్తారని, వారికి తాము అండగా ఉంటామని బీఆర్ఎస్ భరోసా ఇస్తోంది.నిర్వాసితుల ఇళ్లపై బుల్డోజర్ వాలితే ఊరుకోమని.. ఏ రాత్రి ఫోన్ చేసినా వస్తామని చెబుతూ భరోసా ఇస్తున్నారు. అయితే మూసీ ప్రక్షాళనపై పోరాటం కరక్టేనా అన్న డైలమాలో పడిందట బీఆర్ఎస్. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ఏదో ఒక ఆందోళ చేయాలన్న దాంట్లో మూసీపై పోరాటం చేస్తున్నామా అని బీఆర్ఎస్ నేతలు ఆలోచిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. మూసీ ప్రక్షాళనలో భాగంగా దాదాపు 16వేల ఆక్రమణలు తొలగిస్తున్నా.. అందులో మెజార్టీ జనం పేద వర్గాల వారే. వారందరికీ డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వడంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని రేవంత్ సర్కార్ చెబుతోంది.ఇదే అంశం బీఆర్ఎస్ నేతలను సందిగ్ధంలో పడేసిందట. మూసీ ఆక్రమణదారుల్లో వేలాది మందికి మంచే జరుగుతుండగా తక్కువ మందికి మాత్రమే నష్టం జరుగుతోందన్న విషయాన్ని ఆలస్యంగా గ్రహించారట. మెజార్టీ పేదలకు మంచి జరిగే కార్యక్రమాన్ని అడ్డుకుని, వందల మంది కోసం ఆందోళన, పోరాటం చేస్తే రాజకీయంగా మైలేజ్ వస్తుందా రాదా అన్న డైలమాలో పడ్డారట బీఆర్ఎస్ నేతలు. అందుకే మూసీ ప్రక్షాళనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని ప్రకటించిన కేటీఆర్..పునరాలోచనలో పడ్డారన్న టాక్ వినిపిస్తోంది.మూసీ ప్రక్షాళనకు ప్రణాళికలు సిద్ధం చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడే ప్లాన్ చేసి అధికారిక ఉత్తర్వులు కూడా ఇచ్చారని కాంగ్రెస్ పెద్దలు ఆధారాలతో సహా వివరిస్తున్నారు. మీరు మూసీ ప్రక్షాళన చేస్తే మంచి పని, అదే మేము చేస్తే తప్పవుతుందా అని సీఎం రేవంత్ సహా మంత్రులు ఎదురుదాడికి దిగడంతో బీఆర్ఎస్ నేతలు డైలమాలో పడ్డట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో కాస్త సర్దుకున్న బీఆర్ఎస్ నేతలు..తాము కేవలం 17వేల కోట్లతో మూసీ ప్రక్షాళన, సుందరీకరణకు ప్లాన్ చేస్తే..ఇప్పుడు ఏకంగా లక్ష కోట్లపైగా ఎందుకు ఖర్చు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు.మూసీ ప్రక్షాళన వెనక ఏదో అవినీతి దాగి ఉందని ఆరోపిస్తున్నారు గులాబీ లీడర్లు. అయితే మూసీపై ఎంత పోరాటం చేసినా, ఎన్ని నిరసనలు చేపట్టినా తమకు అంత మైలేజీ రావడం లేదన్న చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో మొదలైందని తెలుస్తోంది. ఇంతకీ మూసీపై మనం చేస్తున్న పోరాటం సరైనదేనా అన్న సందేహం కూడా వ్యక్తం అవుతోందట. మనం అధికారంలో ఉన్నప్పుడు చేయాలనుకున్న పనిని ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ చేస్తోందని..మూసీ బాధితుల కోసం ఆందోళన చేస్తున్నా అది పెద్దగా ప్రజల్లోకి వెళ్లడం లేదన్న థాట్‌లో పడిపోయారట గులాబీ నేతలు.

అంతా ఆయన వల్లే...

హైదరాబాద్, : ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కాటా ఆమ్రపాలి, వాణి ప్రసాద్, ప్రశాంతి, రోనాల్డ్ రాస్, ఐపీఎస్ అధికారులు అంజనికుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతి ఆంధ్రప్రదేశ్ కేడర్ అధికారులుగా కొనసాగుతున్నారు. వీరు వెంటనే రిలీవ్ కావాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఇక తెలంగాణ కేడర్ కు చెందిన ఐఏఎస్ అధికారులు శ్రీజన, హరి కిరణ్, శివశంకర్ ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్నారు. అయితే వీరంతా తమ క్యాడర్ మార్చాలని గతంలో కేంద్రంలోని అంతర్గత వ్యవహారాల శాఖకు దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉంది. అయితే దీనిపై వెంటనే తుది నిర్ణయం తీసుకోవాలని ఇటీవల తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది.. ఈ క్రమంలో దీపక్ కండేకర్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసింది. రెండు రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్ అధికారులు ఈ ఏడాది జూలైలో ఢిల్లీ వెళ్లారు. తాము క్యాడర్ మార్పు కోరుకుంటున్న నేపథ్యంలో? కమిషన్ ఎదుట తమ వాదనలు వినిపించారు. వారు చేసిన ప్రతిపాదనలను కమిషన్ తిరస్కరించిందని తెలుస్తోంది. అందువల్లే తాము లేఖలు పంపించామని కేంద్రం వెల్లడించింది. రిలీవ్ కావలసిన అధికారులు ఈనెల 16 లోగా.. వారికి బదిలీ జరిగిన రాష్ట్రాలలో రిపోర్ట్ చేయాలి. కొంతమంది ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు తెలంగాణలో పనిచేస్తుండగా.. వారు ఆంధ్రప్రదేశ్ వెళ్ళడానికి ఆసక్తి చూపించడం లేదు. వారు తమకు ఉన్న రాజకీయ పలుకుబడితో తెలంగాణ రాష్ట్రంలోనే పనిచేయడానికి మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోందిరాష్ట్ర విభజన సమయంలో ఆల్ ఇండియా స్టేట్ సర్వీస్ అధికారులకు కేంద్రం పక్క రాష్ట్రంలో పనిచేయాలని ఆదేశాలు ఇచ్చింది. అయితే వారంతా కూడా తెలంగాణలో పనిచేస్తున్నారు. కొంతమంది తెలంగాణ కేడర్ అధికారులు ఆంధ్రలో పనిచేస్తున్నారు. అయితే వీరంతా

కూడా 16 లోపు సొంత కేడర్ రాష్ట్రంలో చేరిపోవాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రకారం ఆమ్రపాలి, రోనాల్డ్ రాస్, ప్రశాంతి, వాణి ప్రసాద్, వాకాటి కరుణ, ఐపీఎస్ కు అంజని కుమార్, అభిలాష ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి పనిచేయాల్సి ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో తెలంగాణకు కేటాయించినప్పటికీ కొంతమంది అధికారులు ఆంధ్రప్రదేశ్లో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అందులో 2013 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన సృజన విజయవాడ కలెక్టర్ గా పనిచేస్తున్నారు. 2013 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన శివశంకర్ కడప కలెక్టర్ గా పని చేస్తున్నారు. 2009 హరి కిరణ్ ఏపీ ప్రజారోగ్య శాఖ సంచాలకుడిగా పనిచేస్తున్నారు.. 2010 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన ఆమ్రపాలి కాట గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్నారు. 1995 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన వాణి ప్రసాద్ అటవీశాఖ సెక్రటరీగా పనిచేస్తున్నారు. 2004 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన వాకాటి కరుణ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో సెక్రటరీగా పనిచేస్తున్నారు. అయితే తెలంగాణ కేడర్ కు తమన కేటాయించాలని ఏపీకేడర్ ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు రావత్, అనంతరామ్ ను విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించింది. దసరా అనంతరం ఆలిండియా సర్వీస్ అధికారులను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేస్తుందని సమాచారం.

కొండా రాజీనామా లేనట్టే...

వరంగల్ : తెలంగాణ రాజకీయాల్లో కొండా సురేఖ ఓ చిన్న సునామీనే సృష్టించారు. ఓ సోషల్ మీడియా పోస్టు ద్వారా రేగిన దుమారం కొండా సురేఖ కేటీఆర్‌పై చేసే ఆరోపణల క్రమంలో నాగార్జున కుటుంబాన్ని టార్గెట్ చేయడంతో అసలు వివాదం ప్రారంభమయింది. రాజకీయాలతో సంబంధం లేని సినీ కుటుంబాన్ని టార్గెట్ చేయడంపై ఇండస్ట్రీ ఘాటుగా స్పందించింది. అయితే తర్వాత కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లుగా ప్రకటించారు. కానీ వివాదం మాత్రం కొనసాగుతోంది. కొండా సురేఖపై నాగార్జున రెండు పరువు నష్టం పిటిషన్లు దాఖలు చేశారు. వాటిపై వాంగ్మూలాలు నమోదు చేస్తున్నారు. ఇప్పుడు ఆ అంశానికి ప్రాధాన్యత లేదని కోర్టుకు చేరిందని ఇక రాజకీయం ఏమీ లేదని కాంగ్రెస్ తేల్చేసింది. సురేఖతో రాజీనామా చేయించాలని హైకమాండ్ తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలకు సూచనలు చేసినట్లుగా ప్రచారం జరిగింది. ప్రియాంకా గాంధీ అక్కినేని అమలతో మాట్లాడారని కూడా చెప్పుకున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ వైపు నుంచి కొండా సురేఖను రాజీనామా చేయాలని అడిగినట్లుగా లేదని కనీసం మందలించినట్లుగా కానీ ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. పైగా కొండా సురేఖ ఒంటరి కాదని ఆమెను అదే పనిగా టార్గెట్ చేస్తే మేమంతా ఉన్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ నేరుగానే హెచ్చరికలతో కూడిన ప్రకటనలు చేశారు.

ఆ తర్వాత నాగార్జునపై కబ్జా కేసు కూడా నమోదు అయింది. ఈ పరిణామాలను బట్టి చూస్తే కొండా సురేఖకు కాంగ్రెస్ పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచిందని స్పష్టమవుతోదంని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. కొండా సురేఖ వివాదాస్పద వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా స్పందించలేదు. కానీ కేటీఆర్ పరువు నష్టం పిటిషన్ దాఖలు చేసిన తర్వాత ఓ మీడియా సమావేశంలో పరోక్షంగా స్పందించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ ను కామెడీ చేశారు. పరువు నష్టం దాఖలు చేశారట.. పరువు నష్టం పిటిషన్ అని ఎద్దేవా చేసే ప్రయత్నం చేశారు. ఆ ప్రకారం చూస్తే కొండా సురేఖ విషయంలో రేవంత్ రెడ్డి ఏ మాత్రం అసంతృప్తికి గురి కావడం జరగలేదని ఆమెకు పూర్తి స్థాయిలో సపోర్టుగా ఉన్నారని అర్థమవుతుంది. నిజానికి ఇలాంటి రాజకీయ వివాదాలు వచ్చినప్పుడు సొంత పార్టీ నేతలకు నైతికంగా మద్దతుగా నిలకవకపోతే పార్టీ నేతల్లో స్థైర్యం తగ్గిపోతుంది. తమపై విపక్షాలు ఏదైనా వివాదాలు సృష్టించినా ఇంతేనా అనుకుంటారు. అదే సమయంలో విపక్ష పార్టీలకు బలం వస్తుంది. అలాంటి వివాదాలను మరిన్ని తెరపైకి తెస్తారు. ఈ రాజకీయంపై రేవంత్ రెడ్డికి స్పష్టత ఉంది కాబట్టి బీఆర్ఎస్ ట్రాప్‌లో పడలేదని చెబుతున్నారు. నాగార్జున విషయంలో కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి సానుకూల అభిప్రాయం లేదు. బీఆర్ఎస్ నేతలతో నాగార్జునకు మంచి సంబంధాలు ఉన్నాయనేది బహిరంగరహస్యం. ఆయన ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఆర్థిక వనరుల పంపిణీలో ఒక టూల్ అని గట్టిగా నమ్ముతారు. అందుకే కొండా సురేఖ వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పెద్దగా స్పందించలేదు. సురేఖకు నైతిక మద్దతు అందించారు. కొండా సురేఖకు అండగా ఉండటంలో రేవంత్ పర్ ఫెక్ట్ స్ట్రాటజీని పాటించారని కాంగ్రెస్ వర్గాలు కూడా సంతృప్తిగా ఉన్నాయి.

రోజుకు 110 కోట్ల మద్యం

హైదరాబాద్ : తెలంగాణలో దసరా సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు కూడా భారీగా జరిగాయి. 8 రోజుల్లో 8.37 లక్షల మద్యం కేసులు, 14.53 లక్షల బీరు కేసులు విక్రయించారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి.తెలంగాణలో దసరా, బతుకమ్మ సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. పండగంటే ప్రతి ఇంట్లో మటన్ ముక్క, మద్యం చుక్క ఉండాల్సిందే. దీంతో రాష్ట్రంలో గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. సాధారణ రోజుల్లో విక్రయాలతో పోలిస్తే 25 శాతం(5 రోజుల్లో) అధికంగా మద్యం అమ్మకాలు జరిగాయని దుకాణదారులు అంటున్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. గతేడాది దసరాతో పోలిస్తే ఈ సారి ఐదు రోజుల్లో అమ్మకాలు 15 శాతం పెరిగినట్లు సమాచారం. రాష్ట్రంలో రోజుకు రూ.124 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెల 10న రికార్డు స్థాయిలో రూ.139 కోట్ల విలువైన మద్యం డిపోల నుంచి వైన్ షాపులకు తరలించారు. ఒకే రోజు ఏకంగా 2.35 లక్షల బీర్లు వైన్ షాప్ లకు చేరాయి. ఈ ఏడాదిలో ఈ రెంజ్ లో బీర్ల అమ్మకాలు జరగడం ఇదే రికార్డు అని ఎక్సైజ్ వర్గాలు చెబుతున్నాయి.సాధారణంగా రోజుకు లక్ష కేసుల వరకు రూ.100 కోట్ల మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా లిక్కర్ అమ్మకాలు భారీగా పెరిగాయి.5 రోజుల మద్యం విక్రయాలు పరిశీలిస్తే రోజుకు 1.20 లక్షల కేసుల మద్యం, 2 లక్షల కేసుల బీరు అమ్మకాలు జరిగాయి. ఈనెల 1 నుంచి గణాంకాలను పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. గత 8 రోజుల్లో 8.37 లక్షల మద్యం కేసులు, 14.53 లక్షల బీరు కేసులు విక్రయించారు. గతేడాది అక్టోబర్ 1 నుంచి 10 వరకు రూ.800 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా....ఈ ఏడాది 10 రోజుల్లో గతంలో కుంటే 6.55 శాతం మద్యం అదనంగా లాగించేశారని గణాంకాలు చెబుతున్నాయి.

ప్రైవేట్ ఉద్యోగాల్లో వారికి ఉద్యోగాలు

-మొదటిపేజీ తరువాయి

కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, దివ్యాంగులు, వయోవృద్ధులు, సాధికారత శాఖా జేడీ శైలజ, వికలాంగ సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని.. ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయని, శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదని అన్నారు. పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుందన్నారు. అందుకే వాళ్లకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించామని మంత్రి తెలిపారు. ప్రైవేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని, దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే చాలని అన్నారు. వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని, అందుకోసమే పోస్టల్‌లో అందుబాటులోకి తెచ్చామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సంక్షేమ నిధుల నుంచి ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామని, ప్రైవేట్ ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. గతంలో ఒక శాతం ఉంటే దాన్ని నాలుగు శాతానికి పెంచెందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు పాటిస్తామని చెప్పారు. సంక్షేమం, విద్యా, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని స్పష్టం చేశారు. దివ్యాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బడ్జెట్లో రూ. 50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దివ్యాంగులు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా మాకే.. వారి సమస్యలను షేర్ చేయొచ్చునని, మెసేజ్ పాస్ చేస్తే చాలని.. వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, చాల కాలంగా పెండింగ్‌లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలుపెట్టామని మంత్రి సీతక్క తెలిపారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం చేయూతనిస్తామని చెప్పారు. కాగా మహిళా శిశు సంక్షేమ డైరెక్టరేట్ కాల్ సెంటర్లో పదిమంది దివ్యాంగులకు మంత్రి సీతక్క అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ అందజేశారు. సుహాసిని –హెల్ప్ లైన్ అడ్మినిస్ట్రేటర్, ఎం. లక్ష్మీ –ఐ టి సూపర్‌వైజర్, కాల్ ఆపరేటర్లుగా మామిడి లావణ్య, కే. లలిత, పార్వతమ్మ , మేడి శ్రీకాంత్, కే. నాగలక్ష్మి, ఎం. రజిత, సిహెచ్ సుమిత్ర తదితరులు.

గ్రామీణ రోడ్లకు మహర్ధశ

-మొదటిపేజీ తరువాయి

కాకపోవడంతో ఇప్పటికే మాజీ సర్పంచ్‌లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తమ పదవీ కాలం ముగిసినప్పటికీ గౌరవ వేతనాలను కూడా పూర్తిగా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, మంథని నియోజకవర్గంలో మానేరుపై రెండు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి 97.91కోట్లతో పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం

సంగారెడ్డిలో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అందోల్‌లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయరామరాజు, అల్లం నవాజ్ రెడ్డి వంటి ముఖ్య నాయకులను కోల్పోవడం నిజంగా ఎంతో బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీకి చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోమంటూ వారికి నివాళుర్పించారు. అలయ్ బలయ్ పండుగ మన తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిని నింపిందన్నారు. పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి, ప్రకృతిని పూజించే పండుగలు మన ఆత్మగౌరవానికి ప్రతీకలన్నారు. అన్ని కులాల వారు కలిసి బతుకమ్మ పండగను పంచుకోవడం, గ్రామాలు అంతా జమ్మి పెట్టుకుని అలయ్ బలయ్ చేసుకోవడం నిజంగా మన సంప్రదాయమన్నారు. కేసీఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగారెడ్డి లో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మిషన్ భగీరథ ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం సురక్షిత నీళ్లు అందించిందని.. కానీ, ఇప్పుడు ఆ పని కూడా సరిగా చేయడంలేదని ఆరోపించారు. రైతుబంధు లేదని.. బతుకమ్మ చీరెలు లేవని.. రుణమాఫీ కూడా జరుగలేదన్నారు. డిసెంబర్ 9, పంద్రాగస్టు కూడా ముగిసిందని.. ఇంకా రుణమాఫీ కాలేదన్నారు. మంత్రులు డిసెంబర్ 9కి రుణమాఫీ చేస్తామని చెబుతున్నారని.. కానీ, ఏడాది కాలం గడిచినా అమలు చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి

-మొదటిపేజీ తరువాయి

సోమవారం కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వురుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులు కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అధికారుల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఏపీ విభజన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కేంద్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఈ సమయంలో ఐఏఎస్ అధికారులను ఏపీ, తెలంగాణ కేడర్‌లకు కేటాయించింది. అయితే, ఇందులో కొందరు అధికారులు తమను ఏపీ కేడర్‌కు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ కేడర్‌గా గుర్తించాలని కోరుతూ పలు కారణాలను చూపించారు. అయితే, ఈ విషయంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ క్యాట్‌ను ఆశ్రయించగా.. అధికారుల అభ్యర్థనను క్యాట్ పరిగణలోకి తీసుకున్నది. అయితే, ఈ తీర్పును డీఓపీటీ తెలంగాణ హైకోర్టు సవాల్ చేసింది. 2023 మార్చిలో పిటిషన్‌పై విచారించింది. అధికారుల అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో దీపక్ ఖండేకర్ ఏకసభ్య కమిషన్‌ను కేంద్రం ఈ ఏడాది మార్చి 21న ఏర్పాటు చేసింది. కమిటీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యర్థనలను పరిశీలించింది. వ్యక్తిగతంగానూ విచారించి.. అభ్యర్థలను తిరస్కరించింది. ఈ క్రమంలో డీఓపీటీ ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆలిండియా సర్వీస్ అధికారులను ఏపీ కేడర్‌కు వెళ్లాల్సిందిగా ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని డీఓపీటీ స్పష్టం చేసింది. అయితే, డీఓపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ నలుగురు అధికారులు క్యాట్‌ని ఆశ్రయించారు.

రోజుకు 110 కోట్ల మద్యం

హైదరాబాద్ : తెలంగాణలో దసరా సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు కూడా భారీగా జరిగాయి. 8 రోజుల్లో 8.37 లక్షల మద్యం కేసులు, 14.53 లక్షల బీరు కేసులు విక్రయించారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి.తెలంగాణలో దసరా, బతుకమ్మ సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. పండగంటే ప్రతి ఇంట్లో మటన్ ముక్క, మద్యం చుక్క ఉండాల్సిందే. దీంతో రాష్ట్రంలో గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. సాధారణ రోజుల్లో విక్రయాలతో పోలిస్తే 25 శాతం(5 రోజుల్లో) అధికంగా మద్యం అమ్మకాలు జరిగాయని దుకాణదారులు అంటున్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. గతేడాది దసరాతో పోలిస్తే ఈ సారి ఐదు రోజుల్లో అమ్మకాలు 15 శాతం పెరిగినట్లు సమాచారం. రాష్ట్రంలో రోజుకు రూ.124 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెల 10న రికార్డు స్థాయిలో రూ.139 కోట్ల విలువైన మద్యం డిపోల నుంచి వైన్ షాపులకు తరలించారు. ఒకే రోజు ఏకంగా 2.35 లక్షల బీర్లు వైన్ షాప్ లకు చేరాయి. ఈ ఏడాదిలో ఈ రెంజ్ లో బీర్ల అమ్మకాలు జరగడం ఇదే రికార్డు అని ఎక్సైజ్ వర్గాలు చెబుతున్నాయి.సాధారణంగా రోజుకు లక్ష కేసుల వరకు రూ.100 కోట్ల మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా లిక్కర్ అమ్మకాలు భారీగా పెరిగాయి.5 రోజుల మద్యం విక్రయాలు పరిశీలిస్తే రోజుకు 1.20 లక్షల కేసుల మద్యం, 2 లక్షల కేసుల బీరు అమ్మకాలు జరిగాయి. ఈనెల 1 నుంచి గణాంకాలను పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది.

ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

పశువులలో గాలికుంటు నివారణే లక్ష్యం

-మండల పశు వైద్యాధికారి డాక్టర్ మాధవరావు

షణ్ముఖ వెలుగు శంకరపట్నం ప్రతినిధి అక్టోబరు 14: శంకరపట్నం మండల పరిధిలోని పశు వైద్యశాలలో ఈనెల 15వ తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు గాలి కుంటూ వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 16 వ తేదీలలో మొలంగూర్ 17న కొత్తగట్టు18న గొల్లపల్లి 19న ఆముదాలపల్లి 21,22 న చింతల పల్లి ఎరడపల్లి 23 రాజాపూర్ ఆర?ండ్ల 24న ముత్తారం 25 న కన్నాపూర్ తాటికల్ 26 న చింతగుట్ట 28 న ధర్మారం కరీంపేట 29 న గద్దపాక అంబాలపూర్ నవంబర్ 1న కల్వల వంకాయగూడెం నవంబర్ 2 న మేట్ పల్లి నవంబర్ 4న కేశవపట్నం నవంబర్ 5 మక్త ఇప్పలపల్లి నవంబర్ 6 కాచాపూర్ నవంబర్ 7 ,8న లింగాపూర్ నవంబర్ 9 నుండి 14 వరకు మిగిలిన జంతువులకు ఉచితంగా టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అడ్డ గూడూరులో అపరిశుభ్రంగా డ్రైనేజీ పట్టించుకోని అధికారులు

షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 14: యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలో గట్టు సింగారం రోడ్డుకు ఆర్సిఎస్ ఫర్టిలైజర్ షాప్ ఎదురుగా ఉన్న డ్రైనేజీ లో చెత్తాచెదారం తో మట్టి కుప్పలతో డ్రైనేజీ స్టోరేజ్ అయి అలాగే ఉండడంతో మురుగునీరు తో నిండి దీనితో మురుగు వాసనతో దోమలు పెరిగిపోయి స్థానికులకు మలేరియా డెంగ్యూ జ్వరాల బారిన పడుతున్నారని అదే విధంగా పలు కాలనీల్లో పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా కాలీనిలు ఉన్నాయని అడ్డ గూడూరు పట్టణానికి చెందిన సుతారపు కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీలో ఉన్న చెత్త చెదారం మట్టి కుప్పలను తీసే విధంగా చర్యలు తీసుకొని పలు కాలనీల్లో పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు

యెకీన్ పూర్ లో వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి అక్టోబరు 14: కోరుట్ల మున్సిపల్ విలీన గ్రామమైన యెకీన్ పూర్ లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. మహిళలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో తీరొక్క పూలు సేకరించి అందంగా బతుకమ్మను తయారు చేసుకుని పసుపుతో తయారుచేసిన గౌరమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయ బద్దమైన దుస్తులతో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ మరియు కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు.

నూతన ఉపాధ్యాయులను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 14: కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి పట్టణంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన డిఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయులుగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 17 మంది ఉపాధ్యాయులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ తో కలిసి సన్మానించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ఏ ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించకుండా మోసం చేసిందని కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గత శాసనసభా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉపాధ్యాయుల నియామకం చేపట్టిందని త్వరలోనే వివిధ విభాగాల్లో ఉద్యోగ నియామకాలు పూర్తి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణా రావు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం తదితరులు ఉన్నారు

జమ్మి చెట్టుకు పూజ చేసిన మంత్రి తన్నీరు హరీష్ రావు

అలై బలై కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

పెద్ద ఎత్తున హాజరైన ఆందోల్ నియోజకవర్గ కార్యకర్తలు

కాంగ్రెస్ పార్టీ పది నెలల పాలనలో ఎన్నో ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నారు

పండుగలను ప్రశాంతంగా చేయలేని పరిస్థితి తెలంగాణలో ఏర్పడింది అన్నారు

షణ్ముఖ వెలుగు ఆందోల్ ప్రతినిధి అక్టోబరు 14: ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో కేసిఆర్ పాలన సాగిందని... కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి కడుపు కొట్టుతూ రాక్షస పాలనా సాగిస్తున్న దన్ని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం ఆందోల్ లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలాయ్ కి ఆయన హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ పది నెలల పాలనలో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. పండుగలను ప్రశాంతంగా చేసుకోలేని పరిస్థితి తెలంగాణలో ఏర్పడింది అన్నారు. బతుకమ్మ లకు చీరలు ఇవ్వలేని పరిస్థితి ఉన్నదని గత ప్రభుత్వం ఒక చీర ఇస్తే మేము రెండు చీరలు ఇస్తామన్నారని... ఆ తర్వాత 500 ఇస్తామన్నారని ...కానీ చీరలు ఇవ్వలేదు 500 ఇవ్వలేరని విమర్శించారు. ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని.. రుణమాఫీ లేదు ..ఉద్యోగుల ఊపే లేదని... ఇప్పటికీ రైతు బంధు వేయలేదని మంత్రులు సీఎంకు ప్రజల సంక్షేమంపై ధ్యాసే లేదన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందని...కానీ నేడు అభివృద్ధి మాటే లేదు అన్నారు.

ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి వారి కష్టాలు తొలగించాలని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి కొత్త కష్టాలు తెచ్చి పెడుతున్న దాని విమర్శించారు. గత ప్రభుత్వం నారాయణఖేడ్ లాంటి వెనుకబడిన ప్రాంతానికి మిషన్ భగీరథ ద్వారా తాగడానికి మంచి నీళ్లు ఇచ్చిందని.. కానీ నేడు మంచినీళ్లు దొరక్క బావిలో కలుషితమైన నీరు తాగి ఇద్దరు మృతి చెంది మరెం దరో ఆసుపత్రుల పాలయ్యారని హరీష్ రావు గుర్తు చేశారు. అలయ్ బలై సందర్భంగా ఎమ్మెల్సీ కవి గాయకులు దేశపతి శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కవితలు.. ఆటపాటలతో గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి... కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న అసమర్థ పాలన పట్ల ఆటపాటలతో ప్రజలకు పార్టీ శ్రేణులకు మరింత ఉత్తేజాన్ని నింపారు. కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు కార్య కర్తలకు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

తీరొక్క పువ్వులతో బతుకమ్మ వేడుకలు

అంబరాన్నంటిన సంబరాలు

పల్లె పదాలతో ఆడి పాడిన మహిళలు

11 రోజులు పువ్వులను దేవతగా గౌరమ్మను కొలిచిన మహిళలు

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 14: ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రం లోనే ఆడపడుచులు అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ పండగ వేడుకలు సోమవారం రాత్రి జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో తోపాటు ఇబ్రహీం పట్నం మల్లాపూర్ మండలంలోని గొదూర్ తిమ్మాపూర్ తిమ్మాపూర్ తండా యామాపూర్ ఫకీర్ కొండాపూర్ వేములకుర్తి బర్దిపూర్ మూల రాంపూర్ ఎర్దండి కోమటి కొండాపూర్ వర్షకొండ డబ్బా అమ్మక్క పేట ఇబ్రహింపట్నం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం భాద్రపద అమావాస్య తో ప్రారంభమై 11 రోజులు ప్రకృతిలో లభించే పూలనే దేవతగా అత్యంత పవిత్రంగా కొలిచే పవిత్రమైన పండుగ బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. తెలంగాణలోని ప్రతి పల్లె పట్టణాల్లో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూల వేడుకను నిర్వహిస్తారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను సేకరించి అందంగా పేర్చి మహిళలు భక్తితో గౌరమ్మను తయారు చేసి వేడుకలు నిర్వహించారు.

పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలను తెలియపరిచే పాటలు పాడుతూ వలయాకారంగా తిరుగుతూ పల్లె పదాలను వల్లే వేస్తూ బతుకమ్మ అంటేనే బ్రతుకు నిచ్చే పండుగ అని నానుడి. అలాంటి పవిత్రమైన బతుకమ్మ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రతిరోజు ఒక్కో పేరుతో బతుకమ్మ ను పిలుస్తూ వివిధ రకాల పిండివంటలను నైవేద్యం గా ఒకరికొకరు వాయనంగా సమర్పిస్తారు. మహిళలు పసుపు గౌరమ్మ లను వాయనంగా అందించు కొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బతుకమ్మ వేడుక అనంతరం బతుకమ్మలను స్థానికంగా ఉన్న గోదావరి నది చెరువులు కుంటల్లో మెట్ పల్లి పట్టణం వట్టి వాగులో చెరువులో నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో మహిళలు యువతులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి ఎస్సారెస్పీ శ్రీ కోదండ రామాలయం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 14 : మెట్ పల్లిలోని శ్రీ కోదండరామ ఆలయం నూతన కమిటీ 28 మందితో కూడిన కమిటీ గా ఏర్పాటు చేశారు కమిటీ కాల పరిమితి మూడు సంవత్సరాలు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎంపీ ధర్మపురి అరవింద్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఎస్సారెస్పీ ఇంజనీర్ ఎగ్జిక్యూటివ్ ఎస్సారెస్పీ క్యాంపు కార్యాలయం గౌరవ అధ్యక్ష బాధ్యతలు వహిస్తారు. నూతన అధ్యక్షులు గా జువ్వాడి నర్సింగ్ రావు ఉపాధ్యక్షులుగా జెట్టి లింగం చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్ ఎర్రోళ్ల హనుమాండ్ల యాదవ్ యామ రాజయ్య మాన్కాల గంగాధర్ ప్రధాన కార్యదర్శిగా బల్గు కాశీ రావు జెట్టి లక్ష్మణ్ సహాయ కార్యదర్శులుగా నేమూరి లక్ష్మణ్ ఇల్లెందుల శ్రీనివాస్ సలహాదారులుగా నేరెళ్ల దేవేందర్ వెలుముల రాంబాబు కోశాధికారి గా పబ్బ లింబాద్రి కమిటీ కార్యవర్గ సభ్యులుగా బోయిని ప్రవీణ్ గుర్రాల ప్రకాష్ సుతారి బాలరాజు సుతారి లింగారెడ్డి బొడ్ల ఆనంద్ బొడ్ల శ్రీనివాసు ఎదులాపూర్ కుమారస్వామి చేని రమేష్ నేరెళ్ల నారాయణ బొడ్ల రమేష్ తోట ప్రవీణ్ చింతల శ్రీకర్ గౌడ్ సుంకేటి విజయ్ చాడ చందు ఆర్మూర్ లక్ష్మీనారాయణ కల్లెడ నారాయణ ర్యాగల అశోక్ తోపారం నాగయ్య ఖమ్మం నాగరాజు మనోజ్ గూండ్ల హరీష్ కొండ అరుణ్ పుల్లూరి వెంకటేశ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అనంతరం ఏకగ్రీవ ఎన్నికలకు సహకరించిన కార్యవర్గ సభ్యుల అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఎన్నికైన వారు తెలిపారు ఎన్నికైన వారిని పలువురు అభినందించారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com